RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 సోమవారం19 మే 2025

# కోట్ల విలువైన భారత మామిడి పండ్లు మట్టిపాలు!



మన సాక్షి గొంతుక డెస్క్ అమెరికా చేసిన నిర్వాకంతో మన మామిడి పండ్ల వ్యాపారులు భారీగా నష్టపోయారు. కోట్ల రూపాయల నష్టం చవిచూశారు.అమెరికాకుమామిడిపండ్లుఎగుమతిచేసిందిఇండియా.డాక్యుమెంటేషన్ లో లోపాల కారణంగా మామిడి పండ్లు తిరస్కరణకు గురయ్యాయి. సుమారు 15 కంటైనర్ల మామిడిని తిరస్కరించారు. తప్పనిసరిగా చేయించాల్సిన ఇర్రేడియేషన్ ప్రక్రియకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లు ఉన్నాయని అమెరికా అధికారులు తెలిపారు. అందుకే మన మామిడిని రిజెక్ట్ చేస్తున్నట్లు వివరించారు. ఈ పరిణామంతో భారత ఎగుమతిదారులు దాదాపు 4.28 కోట్ల రూపాయలు నష్టపోయారు.తిరస్కరణకు గురైన మామిడిని ధ్వంసం చేయండి లేదా తిరిగి భారత్ కు పంపేయండి అని వారికి చాయిస్ ఇచ్చారు అధికారులు. అయితే, పండ్లను ఇండియాకి వెనక్కి పంపేందుకు అయ్యే రవాణ ఖర్చు చాలా ఎక్కువగా ఉండటంతో మరో దారి లేక ఆ పండ్లను అమెరికాలోనే ధ్వంసం చేస్తున్నారు వ్యాపారులు.



## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం..

మన సాక్షి గొంతుక డెస్క్ గుల్జార్ హౌస్ లో అగ్నిప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలియజేశారు. కాగా ఈ ప్రమాదంలో 17 మంది మరణించారు

## 7 రోజులుతెలంగాణ లో భారీ వర్షాలు



# మందు బాబులకు బిగ్ షాక్..



మన సాక్షి గొంతుక డెస్క్ మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది. మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం ధరలను పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ లిక్కర్ దుకాణాలకు సర్క్యులర్ జారీ చేసింది.ఫుల్ బాటిల్ పై రూ.40 మేర ధర పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. క్వార్టర్ మద్యం బాటిల్‌పై రూ.10 మేర ధర పెరగగా.. హాఫ్ బాటిల్‌పై రూ.20 మేర ధర పెరిగింది. కాగా.. తెలంగాణ సర్కార్ ఇటీవలే బీర్ల ధరలు పెంచిన విషయం తెలిసిందే.. ఇప్పుడు తాజాగా.. లిక్కర్ ధరలను కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే, కొన్ని బ్రాండ్లపై మాత్రమే ప్రభుత్వం ధరలు పెంచినట్లు తెలుస్తోంది.. పెరిగిన ధరలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.



## ప్రతిపక్షాలు ఏకం కావాలి.

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ పిలుపునిచ్చారు. గవర్నర్ అధికారాలపై కేంద్రం చర్యలను వ్యతిరేకించాలని ఆయన కోరారు.బీజేపీయేతర రాష్ట్రాల సీఎంలకు మే 17న లేఖలు రాశారు. బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతి, గవర్నర్‌కు సుప్రీంకోర్టు గడువు విధించడాన్ని ఎంకే స్టాలిన్ గుర్తుచేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మే 13న రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించడాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కోర్టు నిర్ణయాన్ని లెక్కచేయకుండా గవర్నర్ అధికారాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రపతి ద్వారా కోర్టును ఆశ్రయించడం వారి దుష్ట ఉద్దేశాన్ని సూచిస్తున్నదని ఆరోపించారు.

## సినిమా థియేటర్లు బంద్..!




- ✧ తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్ల కీలక నిర్ణయం
- ✧ జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయం
- ✧తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో సమావేశమైన తెలంగాణ, ఆంధ్రా ఎగ్జిబిటర్లు
- ✧హాజరైన నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్లు
- ✧అద్దె ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శించలేమని తేల్చిచెప్పిన ఎగ్జిబిటర్లు
- ✧పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్ల తీర్మానం

## భారత్‌తో పెట్టుకోవద్దు..




మన సాక్షి గొంతుక డెస్క్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు ఐ ఎం ఎఫ్ బిగ్ షాక్ ఇచ్చింది. ఇప్పటికే భారత్ చేతిలో కోలుకోలేని దెబ్బ తిన్న పాక్ కు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ఝలక్ ఇచ్చింది.భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న పాక్ కు.. ఐఎంఎఫ్ పెట్టిన కండీషన్స్ తో మరో బిగ్ షాక్ తగిలినట్లైంది. ఆర్థిక సాయం అందుతుందని పాక్ ఆనందించేలోపే ఐఎంఎఫ్ పాక్ ఆశలపై నీళ్లు చల్లింది. తాము పెట్టిన కండీషన్లకు ఓకే చెప్పాలింది. పాక్ ఆర్థిక సంస్కరణ, పరిపాలన విభాగాల్లో షరతులు విధించింది. భారత్ తో ఇంకా ఉద్రిక్తతలు పెంచుకోవడం వల్ల పాక్ కే ఎక్కువ సమస్యలు వస్తాయని హెచ్చరించింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# లింగమయ్య జాతరకు బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులుకన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం...పాల్గొన్న బిజెపి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు. మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన లింగమయ్య స్వామి ఆలయంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి అంజి రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సతీమణి గంగాపురం కావ్య కిషన్ రెడ్డి, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ,రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలి , హాజరై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములులి తో కలిసి లింగస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి హాజరైన ప్రముఖులందరికీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూరన్ గుట్ట ఎల్లమ్మ రోడ్డుకు మోక్షం చర్యలు చేపట్టిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్‌నగర్ నుండి రావిర్యాల వరకు వెళ్లే మార్గంలో ఉన్న సూరన్ గుట్ట ఎల్లమ్మ ఆలయ రోడ్డుకు మోక్షం లభించనుంది. ఈ రోడ్డుపై రోజూ 10,000 నుండి 15,000 వరకు భక్తులు సూర్యగిరి ఎల్లమ్మను దర్శించుకునేందుకు వస్తుండటంతో, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది.గత ప్రభుత్వ హయాంలో రెండు కోట్ల రూపాయలతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయగా, రోడ్డు అభివృద్ధికి నాలుగు కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేసిందని బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులతో ఆమె, రోడ్డు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. భక్తులకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య ముదిరాజ్, సామ్యూల్ రాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరంగ యాత్ర'లో చైతన్యపురి నేతలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి




పహల్గం ఉగ్రదాడికి ప్రతి దాడిగా భారత ఆర్మీ ఆపరేషన్ సింధూరితో ప్రతికారం తీర్చుకున్న సందర్భంగా బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ ఆధ్వర్యంలో చైతన్యపురిలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి, దేశభక్తి నినాదాలు చేస్తూ, భారత సైనికులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై దాడి చేసి ఉగ్రమూకలను హతమార్చిన సైనికచర్యను ప్రతి భారతీయుడు విజయోత్సవంగా తిరంగా ర్యాలీ నిర్వహించాలీ దేశ రక్షణ దేయంగా ఆపరేషన్ సింధూర్లో పోరాడి ప్రాణాలు అర్పించిన వీర సైనికుడు అమర జవానులు మురళి నాయక్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, రాకేష్, లక్ష్మణ్ గౌడ్, కళ్యాణ్, సాయినాథ్ రాజ్, శైలేష్ యాదవ్, గణేష్, తరుణ్, పవన్, రిషి, మహేష్, గని, చైతన్యపురి డివిజన్ యువ నాయకులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో మిస్టర్ చాయ్ డ్యూడ్ ప్రాంఛైస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి




యువత స్వయం ఉపాధిలో రాణించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కోరారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని చేవెళ్ల రోడ్ లో ఆదివారం మిస్టర్ ఛాయ్ డ్యూడ్ ప్రాంఛైస్ ను ఆయన ప్రారంభించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలాన్ని వృధా చేసుకోకుండా ఎవరి అభిరుచి మేరకు వారు, ఎవరి శక్తి సామర్థ్యాల మేరకు, వారు వారికి ఇష్టమైన స్వయం ఉపాధిని చేపట్టి, వారితోపాటు ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. మిస్టర్ డ్యూడ్ చాయ్ ప్రాంఛైస్ నీ స్వయం ఉపాధిగా ఎంచుకున్న ఓనర్స్ శేరి లతా లక్ష్మారెడ్డి, అరుణ సంజీవరెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి చిరకాల మిత్రుడు వారికి చేదోడు వాదోడుగా నిలచిన ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, చిన్న నరసింహులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, కోడి లింగం, మొగులయ్య, రాము పంతులు, దోబీపెట్ చంద్రయ్య, శకుంతల, ఏనుగు వినోద్ రెడ్డి, మాల బాలయ్య, మల్లెపూల శంకరయ్య, మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, సోమశంకర్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మన సాక్షి గొంతుక/మల్యాల



మల్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ను ఆదివారం ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. అనంతరం ఆయన మండల కేంద్రంలో మహాలక్ష్మి టింబర్ షాపును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,దారం మాదిరెడ్డి ,మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మాజీ జెడ్పిటిసి రామ్మోహన్రావు ,జిల్లా అధ్యక్షులుశంకర్ గౌడ్ ,మండల యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి, మండల యువజన ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, మ్యాక లక్ష్మణ్ ,కంచర్ల లక్ష్మణాచారి, గుర్రం వెంకన్న ,నరసింహారెడ్డి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,తాటిపాముల జగదీశ్వర్, శ్రీనివాస్, బట్టు విజయ్ ,కోరేపు వెంకటేష్ ,కటుకూరి ప్రశాంత్, కోలాకాని మారుతి, కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం, మిలిటరీ శీను, నక్క అనిల్, గడి అనిల్, కటకం వినయ్, ఎండి మామ్, ప్రసాద్, బివి రమణ, బండి రవి, నల్లపు మల్లేశం,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లింగమయ్య గుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ ఉన్న లింగమయ్య గుట్టలో ఆ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్వామివారి దర్శనంతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధిపై ఆమె ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న లింగమయ్య గుట్ట లో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడు అని చెప్పారు. అనంతరం పూజలు పూర్తయిన అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడారు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవం

"ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం %-% సేవలే మా సైన్యం" అంటున్న డాక్టర్ రామ్‌రాజ్
ఉచిత వైద్య శిబిరాలు %-% నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న లిమ్స్
శంషాబాద్, మే 18:మన సాక్షి గొంతుక




శంషాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లలో ఒకటైన లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్‌రాజ్ ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌రాజ్ మాట్లాడుతూ"మా హాస్పిటల్ ప్రారంభమైన నాటి నుండి ప్రజల ఆరోగ్యమే మేం ముందు ఉంచాం. అధునాతన సాంకేతికతతో, అనుభవజ్ఞులైన వైద్యుల సహాయంతో ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు అందించడమే మా లక్ష్యం. ఇప్పటివరకు వేలాది మంది రోగులకు ఉచితంగా వైద్య సలహాలు, పరీక్షలు, మందులు అందించాం."ఇబ్రాహీంపట్నం, కొత్తూరు, శంషాబాద్, తొండుపల్లి ప్రాంతాల్లో లిమ్స్ హాస్పిటల్ బ్రాంచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి నెలా ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయని, ఈ శిబిరాల్లో హృద్రోగ, మహిళా, పిల్లల, మూత్రపిండాలు, చర్మ వ్యాధులు, కంటి సమస్యల వంటి అనేక విభాగాల్లో సేవలు అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:డాక్టర్లు %-% సంతోష్, విశ్వనాథ్, నరేష్, గోవర్ధన్, శ్వేతా, స్మిత, నిషిత్, ప్రవీణ్, శంకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రవి, కిరణ్, ప్రత్యూష, శ్యామ్ సుందర్, అనిల్ ప్రసన్న, అనురాధ, విజలక్ష్మి, శృతి, గాయత్రీ, సోఫియా, నెక్టర్ తదితరులు.పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, హాస్పిటల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.వైద్య సేవల పట్ల నిబద్ధత, సేవా దృక్పథం లిమ్స్ హాస్పిటల్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని వక్తలు అభిప్రాయపడ్డారు. హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పెద్ద ఎత్తున ప్రజల ఆదరణ పొందింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం19 మే 2025




# కరాటే పోటీలలో ప్రతిభ చాటిన కొత్తపేట యువకులు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 18 ఎల్ బి నగర్ మలేషియా ఇపోసిటీలో జరిగిన కరాటే ఛాంపియన్షిప్ లో హైదరాబాద్ కొత్తపేట కు చెందిన యువకులు పథకాలను సాధించి ప్రతిభను కనబరిచారు. వివరాలలోకి వెళ్తే ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు మలేషియా ఇపోసిటీ పరాక్ బ్యాట్మెంటన్ స్టేడియంలో జరిగిన 21వ బకినావా గోజుర్యూ కరాటే ఛాంపియన్ షిప్ లో కొత్తపేటకు చెందిన మహేష్ నాయక్ 62 కిలోల బరువు, 32 ఏళ్ల కరాటే విభాగంలో కాంస్య పథకాన్ని సాధించాడు. దోరటి అనికేత్ 55 కిలోల బరువు, 18 ఏళ్ల విభాగంలో కాంస్య పథకాన్ని సాధించాడు. పథకాన్ని సాధించటం పట్ల నిర్వాహకులు అభినందించారు.



# ఆడపడుచు వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం

యశ్వ ఫౌండేషన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన పల్నాటి నరేష్ నేత మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యాదగిరి కృష్ణ, కుమార్తె పెళ్లి ఈనెల 21న జరగనున్న సందర్భంగా.... యశ్వ ఫౌండేషన్ వ్యవస్థాపకులు... పల్నాటి నరేష్ నేత పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది యశ్వ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ.... గ్రామంలో... ఆడపిల్ల పుట్టినట్లయితే 5000 రూపాయలు... అలాగే.. పెళ్లికి. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం యశ్వ ఫౌండేషన్ ద్వారా అందజేస్తామని పల్నాటి నరేష్ నేత తెలియజేశారు

# ఇందిరమ్మ ఇండ్లకేటాయింపులో అర్హులకఅన్యాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:



పూరి గుడిసెలో ఉన్నోళ్ళకి ఇండ్లు రాలేభూముకున్నోళ్ళకే ఇండ్ల కేటాయింపుమేము మొదటినుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాం..ఓ స్థానిక నాయకుడు అర్హుల పేర్లు తొలగించడంటూ గ్రామస్తుల ఆరోపణలు ...గుర్రంపోడు మండలం తెరాటి గూడెంలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని గ్రామస్తులు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ తన ఇష్టారీతిన వ్యవహరించి అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని వారు ఆరోపించారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తా అని ఇయ్యలేదని, ఈ ప్రభుతవలోనైన తమకు న్యాయం జరుగుతుందనుకుంటే,ఓ స్వార్థ పూరిత నాయకుడి వల్ల ఇండ్ల లిస్టులో తమ పేర్లు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా నామ మాత్రంగా విచారణ చేసి వెళ్లిపోయారని,ఎవరు అర్హులో కాదో మరోసారి గ్రామంలో విచారణ చేపట్టాలని వారన్నారు. ప్రస్తుతం లిస్టులో పేరున్న వారిలో 50 శాతం కూడా ఇండ్లు కట్టుకునే వారు లేరని, రాజకీయ దురుద్దేశంతోనే అర్హుల పేర్లు జాబితాలో లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి స్పందించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మల్యాల మండలకురుమసంఘం అధ్యక్షులుగా బైరి బీరయ్య..

మన సాక్షి గొంతుక/మల్యాల

మల్యాల మండల కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోన్నారు. సందర్భంగా మండల కురుమ సంఘం అధ్యక్షులు గా బైరి భీరయ్య, ఉపాధ్యక్షులు గుంటి విజయ్ ప్రధానకార్యదర్శి ఏనుగుల రాజు,కోశాధికారి కెంద హనుమాన్, సంయుక్త కార్యదర్శి,ఎలుకపెల్లి గంగమల్లు సలహాదారులుగా శేవల్ల బీరయ్య, కదారి మల్లయ్య, కాడారి మల్లేశ్ లు ఎన్నికయ్యారు.ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కురుమ కులస్తుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అధ్యక్షులు బీరయ్య తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.


# హైదరాబాదులో భారీ పేలుళ్లకు ఉగ్రవాదుల కుట్ర భగ్నం చేసిన పోలీసులు... ఇద్దరి అరెస్ట్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్





మన సాక్షి గొంతుక మే 18 హైదరాబాద్ నగరంలో భారీ పేలుళ్లకు కుట్ర పన్నిన ఐసిస్ ఉగ్రవాదుల కుట్రను తెలంగాణ రాష్ట్ర పోలీసులు గుర్తించి భగ్నం చేశారు. తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ సంచలన ఆపరేషన్ పేలుళ్లకు ప్లాన్ చేసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ శాఖ అప్రమత్తతో ఉగ్రవాదుల పెద్ద కుట్ర బయటపడింది. హైదరాబాద్ మహానగరంలో పేలుళ్ల కుట్రను పసిగట్టిన పోలీసులు దానికి పాల్పడేందుకు వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులను ఆదుపులోకి తీసుకున్నారు. విజయనగరానికి చెందిన సిరాజ్ హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సమీర్ కలిసి హైదరాబాద్ నగరంలో భారీ పేలుళ్లకు ప్రణాళిక సిద్ధం చేశారు. అందుకోసం విజయనగరంలో సిరాజ్ పేలుడు పదార్థాలు కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. సౌదీ అరేబియా నుంచి సిరాజ్ సమీర్లకు ఐసీసీ ఆదేశాలు జారీ చేసినట్లు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు గుర్తించారు. వీరి నుంచి భారీగా ఆయుధాలతో పాటు మందు గుండు సామాగ్రి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తుంది. ఇద్దరి ఉగ్రవాదులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# పేదింటి ఆడపడుచు వివాహానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

## మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:

పేదింటి ఆడపడుచు వివాహానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మంగశ్రీనివాస్. మంచాల్ మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన ఇంద్రోజు జగదీశ్వర్ అనంతలక్ష్మి దంపతుల కుమార్తె ఇంద్రోజు పల్లవి వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తమ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచినందుకు మంగా శ్రీనివాస్ కి ఇంద్రోజు జగదీశ్వర్ అనంతలక్ష్మి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ మల్లేష్, చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంతుల పెద్ద కిష్టయ్య, హనుమంతుల చిన్ని కిష్టయ్య, మాజీ సర్పంచ్ జాపల ఈశ్వర్, హనుమంతుల అశోక్ గౌడ్, ఎస్ టి సెల్ కాంగ్రెస్ యువ నాయకుడు సంజయ్, సఖ్య నాయక్, మాజీ వార్డ్ మెంబర్ జాపాల శంకరయ్య, లొంగారి జంగయ్య, వధువు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలో అమాయకులను చంపారు...

## పొలిటికల్ సైంటిస్ట్ మెద ప్రవీణ్...

మన సాక్షి గొంతుక మే 18 హైదరాబాద్ ఈ నెల 6న



కర్రెగుట్ట లో అమరుడు అయిన నూనుగు మీసమంత వయసుగల కామ్రేడ్ డాక్టర్ సాధనపల్లి రవి ది. కటిక దారిద్ర్యం వారిది. పాలకూలు ఏ రోజు వారి ఇంటి వైపు కాదు కదా, వారి ఊరి వైపు చూసిన పాపాన పోరు. ఇలాంటి పందిరి గుడిసెలు ప్రతీ ఆదివాసీ గూడేలలో మనకు లెక్క లేనన్ని దర్శనమిస్తాయి.. తినడానికి తిండి లేక ఉండడానికి గూడు లేక చేయడానికి పని కూడా ఉండదు పని కల్పించదు ఈ రాజ్యం. పైగా గూడేలమీద పడి వారి పై చిత్ర హింసలు లెక్క లేనన్ని కేసులు బనాయిస్తారు..ఇన్ని సంవత్సరాలుగా వారి పై ప్రేమ లేని రాజ్యం మరియు పాలకులు వారి గుడిసెల కింద ఖనిజ సంపద లభిస్తుంది అని తెలవగానే వారి అభివృద్ధికి మావోయిస్టులు అడ్డం అని ఎక్కడ లేని ప్రేమను ఒలకపోసి ముందుగా రోడ్డు, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తారు. ఎందుకంటే అడ్డు వచ్చే వారిని హంతం చేయడానికి పైగా దాన్ని అభివృద్ధి అంటారు.. మరి కొద్ది రోజుల్లో వారి ఇల్లు కాదు కదా నిల్చునేందుకు భూమి కూడా ఉంచకుండా, నిలువ నీడ లేకుండా వారి భూమిని బహుళజాతి సంస్థలకు, విదేశీ కంపెనీలకు అప్పనంగా కట్టబెడతారు.. ఈ దౌర్జన్యాలను అన్యాయాలను అడ్డుకుంటే చాలు ఎన్కౌంటర్ అని చంపేస్తారు హంతక పాలకులు... వారిని చంపే దగ్గరకు మీడియాను రానివ్వరు అది ఈ దేశంలో నిషేదింపబడిన ప్రాంతం గా చిత్రీకరించి వారు చేసిన ఆకృత్యాలను అత్యాచారాలను బయటి ప్రపంచానికి తెలియకుండా చేస్తారు. మొన్న కాశ్మీర్ లో జరిగిన ఉదాంతం కంటే ఎన్నో అమానుష సంఘటనలు ఇక్కడ రాజ్యమే చేసినా అది ఈ బయటి ప్రపంచానికి తెలియనివ్వరు.. బార్డర్లో ఉండవలసిన సైన్యాన్ని తీసుకు వచ్చి ఆదివాసీ బిడ్డలను చంపడానికి దండకారణ్యం లో నెత్తురుటేరులు పారిస్తున్నారు.. మన పక్కనే జరిగే ఈ దారుణాలను మనకు కనపడనివ్వరు.. ఎవరి సంక్షేమం కోసం, ఎవరి ఆస్తులను మరింతగా పెంచడానికి ఈ ఎన్కౌంటర్లు, ఈ మారణహోమం.. ఆదివాసీలు వారి కడుపు నిండాలన్నా, వారి కాలకృత్యాలకయినా అడవే ఆధారం. అలాంటి అడవిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండవు పాఠశాలలు అంతకన్న ఉండవు. అక్కడ ప్రతీ రెండు కిలోమీటర్లకు ఒక పోలీసు క్యాంపు పది కిలోమీటర్లకు ఒక బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి అక్కడి ఆదివాసీలను అడవులనుండి తరిమి వేస్తున్నారు. అడవినే నమ్ముకున్న వారిని మాత్రం జైలులో అక్రమంగా జీవితాంతం బందించడం, ఎన్కౌంటర్లో చంపడం చేస్తున్నారు... ఇదంతా దేనికి? అక్కడి ఐరన్ ఓర్, బాక్సైట్, యురేనియం లాంటి ఖనిజ సంపదను ఈ దేశ మరియు విదేశీ కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టడానికి, మన దేశ సంపదను పరాయి దేశానికి దోచిపెట్టడానికి..భారతదేశాన్ని అమ్మి భారతమాతకు జై అని అంగట్లో అమ్మి వేసే నర హంతక పాలకులు దేశ భక్తులుగా చలామణి అవుతున్నారు. మతం పేరిట కులం పేరిట చిచ్చు పెట్టి చివరకు వేరే దేశం పైన దాడి చేసి దేశంలో అరాచక పాలననుండి ప్రజలను పక్కదోవ పట్టిస్తూ అసలైన సమస్యలనుండి మనల్ని దృష్టి మరల్చుతూ వారి దోపిడీ ని ఎదరించకుండా కుట్రలెన్నో పన్నుతూ యవతను మతమనే ముసుగులో ముంచుతున్నారు.. యువతను గ్రామాల్లో తాగుడుకు బానిసను చేసి డ్రగ్స్ కు అలవాటు చేస్తున్నారు..హంతక పాలకుల నిజ స్వరూపం తెలుసుకున్న డాక్టర్ రవి లాంటి వారు ప్రజలను విముక్తి చేయడం కోసం దోపిడీ పీడనపై పోరాటం చేస్తే వేల మంది అర్ధ సైనిక బలగాలను మోహరించారు మోహరించి అత్యవసర పరిస్థితి విధించి దొరికిన వారిని దొరికినట్లు పట్టుకొని చంపేస్తున్నారు. జైలులో బందిస్తున్నారు.. రవి లాంటి వారు ఎవరి పక్షాన, ఎవరిపై పోరాటం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తునే ఉన్నారు. వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకోవలసిన ఆవశ్యకత ప్రతీ యువత పౌరులపై ఉన్నది. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి భారత దేశ రాజ్యాంగ బద్ద సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. ముఖ్యంగా స్వతంత్రంగా తన విధులను నిర్వర్తించాల్సిన న్యాయ వ్యవస్థ మరియు ఎన్నికల సంఘం తమ స్వయం ప్రతిపత్తి కోల్పోయి అక్రమంగా, అన్యాయంగా అధికారం లోకి వచ్చిన అధికార ప్రభుత్వాల అడుగులకు మడుగులొత్తుతూ రాజ్యాంగ బద్ద సంస్థల అధిపతులు అధికారంలో ఉన్న వారికి అనుగుణంగా తీర్పులు ఇస్తూ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ప్రధాన న్యాయమూర్తులతో సహా పదవీవిరమణ తర్వాత గవర్నర్ పదవులు చేపడుతున్నారు. లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి విదేశాలకు వెళ్లిన వారి పట్ల ఏ కోర్టులు ఏ పోలీసు వ్యవస్థ కూడా చర్య తీసుకోదు. కానీ తినే తిండి, ఉండడానికి గూడు లేని వారిని చంపినా కూడా న్యాయ వ్యవస్థ కు పట్టదు. అదే సామాన్య ప్రజలు తమ భూమిని అప్పనంగా కార్పోరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడితే అడ్డుకుంటే మాత్రం ఉపా కేసులు పెట్టి జీవితాంతం బెయిల్ రాకుండా జైలులోనే బందిస్తున్నారు, వాయు బలగాలను ఆదివాసీల పై ప్రయోగించి నూతన సాంకేతిక విజ్ఞానం తో డ్రోన్లతో దాడి చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాది రాజ్యం.ఆదివాసీల పై జరిగే ఈ మారణహోమం ఆపడానికి మావోయిస్టులు శాంతి చర్చలు చేయాలని ఆరు నెలల వరకు ఎలాంటి కాల్పులు చేయబోమని ప్రకటించినా కూడా పక్క దేశం తో యుద్ధం చేయడం ఆపివేసి చర్చలు జరుపుతామని కాల్పుల విరమణ చేసిన రాజ్యం సొంత ప్రజలపైన మాత్రం హింసనే ప్రయోగిస్తూ ఎన్కౌంటర్లో రవి లాంటి వారిని చంపుతునే ఉన్నారు. అంటే రాజ్యానికి ఎవరి ప్రయోజనాలు ముఖ్యమో ప్రజలు ఆలోచించి మన వర్గ ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం ప్రభుత్వం శాంతి చర్చలు చేపట్టాలని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థి, మేధావులు స్పందించాలి. ప్రభుత్వాలను నిలదీయాలి. అని పొలిటికల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ అభిప్రాయపడ్డారు.